క్లుప్తంగా

ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

హుస్నాబాద్: పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పరిశీలకుడు వి.రంగారావు సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 22.06.2022 నుంచి 02.03.2023 వరకు 254 రోజులకు గాను రూ.3,31,226 ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ డబ్బును పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో జమచేసినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి విశ్వనాథశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మహిళా సంఘాల ప్రతినిధులు, అర్చకులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని బెక్కల్ గ్రామంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. 2023 ఫిబ్రవరి 5 నుంచి మార్చి 2వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.81,357లు ఆదాయం వచ్చినట్లు సిద్దిపేట జిల్లా దేవాదాయ శాఖ ఈఓ విశ్వనాథశర్మ, రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ లింగారెడ్డిలు తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని వారు తెలిపారు.

వైభవంగా మహాపాదయాత్ర

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): శ్రీశ్రీశ్రీ 1008 ఆది జగద్గురు రేణుకాచార్యులు (సోమనాథ్ పుణ్యక్షేత్రం, కొలనుపాక, యాదాద్రి భువనగిరి జిల్లా) క్షేత్ర సందర్శనలో భాగంగా సద్గురు మహాదేవ్‌స్వామి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా గుడిమెట్ నుంచి కొలనుపాకకు ప్రారంభమైన మహాపాదయాత్ర గురువారం సిద్దిపేటకు చేరుకుంది. పాదయాత్రలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 4న కొలనుపాకలో శ్రీశ్రీశ్రీ 1008 ఆది జగద్గురు రేణుకాచార్యులు (సోమనాథ్ పుణ్యక్షేత్రం) క్షేత్రానికి చేరుకోనుంది.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం

గజ్వేల్‌రూరల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ ధ్యేయమని పీఆర్టీయూ రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి కాటేపల్లి జనార్దన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం బాధ్యులు ప్రచారం నిర్వహించారు. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ.. మార్చి 13న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాటేపల్లి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని గజ్వేల్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులను విన్నవించామని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర సహాధ్యక్షుడు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీనివాస్, కిషన్ పాల్గొన్నారు.

సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్ధం

దుబ్బాక: సిలిండర్ పేలి పూరిగుడిసె దగ్ధమైన సంఘటన దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండాలో బుధవారం అర్ధరాత్రి సమయంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం బానోత్ విఠల్ తన కుటుంబంతో పూరి గుడిసెలో నివాసముంటున్నాడు. రోజులాగే రాత్రి తన కుటుంబ సభ్యులతో నిద్రపోయాడు. అర్ధరాత్రి సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మంటలను అదుపుచేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై బూడిదైంది. దీంతో బాధిత కుటుంబం వీధిన పడింది. గుడిసెలో ఉన్న బియ్యం, నిత్యావసర సరుకులు, వ్యవసాయ పనిముట్లు, దుస్తులు, పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలంటూ బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు అమరేందర్‌రెడ్డి బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పేరు తీసుకురావాలని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అహ్మదీపూర్‌లో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన అభ్యసన కరదీపికలను హెచ్‌ఎం కరీమొద్దీన్‌తో కలిసి గురువారం ఆయన అందజేశారు. అనంతరం ఇటీవల దక్షిణ భారత స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థిని పూజను శాలువాతో సత్కరించి రూ.2వేల నగదు బహుమతి అందజేస్తూ, గైడ్ టీచర్ హఫీజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్‌గౌడ్, నిజామొద్దీన్, ఉపాధ్యాయులు బేగం, రామకృష్ణ, బాలుచరణ్, శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మీ, శ్రీనివాస్, పద్మ, నరేశ్‌కుమార్, కవిత, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



గజ్వేల్: ప్రజ్ఞాపూర్‌లో రాజీవ్‌రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నకోడూరులో నిరసన తెలుపుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, తదితరులు



నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలో..

ధరల పెంపుతో సామాన్యులపై భారం

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై వంట చేసి నిరసన

జిల్లా వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్‌పై పెంచిన ధరలను తగ్గించాలంటూ బీఆర్‌ఎస్ నాయకులు రహదారులపై వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. ధరలు తగ్గించకుంటే కేంద్రంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ధరల పెంపు సామాన్య ప్రజలకు గుదిబండగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): బీజేపీ పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని, ప్రజలను దోచుకోవడం మొదలుపెట్టిన బీజేపీ సర్కారుపై ప్రజల తిరుగుబాటు తప్పదని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ గురువారం చిన్నకోడూరులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కట్టెల పొయ్యిపై వంటలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ చర్యలతో సామాన్యులపై పెనుభారం పడుతుందన్నారు. నిరుపేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కడుపుకొడుతుందన్నారు. పేదలకు కట్టెల పొయ్యి దిక్కన్నట్లుగా ధరలు పెంచుకుంటూపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షుడు పాపయ్య, ఏఎంసీ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ కుంటయ్య, పీఏసీఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, రైతుబంధు జిల్లా సభ్యుడు వెంకటేశం, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ ఉమేశ్‌చంద్ర, ఎంపీటీసీ శ్రీనివాస్, శారద, సర్పంచ్‌లు, మహిళలు పాల్గొన్నారు.

పేదల కడుపుకొడుతున్న కేంద్రం

దుబ్బాక: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలంటూ గురువారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, నాయకులు, మహిళలు, తదితరులున్నారు.

హుస్నాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. రోడ్డుపై కట్టెల పొయ్యి వెలిగించి నిరసన తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ



దుబ్బాకలో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, ఎంపీపీలు లకావత్ మానస, లక్ష్మి, జెడ్పీటీసీ భూక్య మంగ, నాయకులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): గ్యాస్ ధరను తగ్గించాలని గురువారం పాలమాకులలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: దేశంలో ప్రధాని మోదీ నీచ నికృష్టమైన పరిపాలన కొనసాగిస్తున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ గురువారం దుబ్బాక పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంటావార్పు చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కేంద్రం వైఖరిని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత్త, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు రాజమౌళి, వంశీకృష్ణాగౌడ్, ఎల్లారెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు ఉన్నారు.

కేంద్రం విధానాలపై తిరుగుబాటు తప్పదు

గజ్వేల్: కేంద్రం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తిరుగుబాటు తప్పదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హెచ్చరించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ గురువారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో రాజీవ్ రహదారిపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ధర్నా, రాస్తారోకోతో ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనను విరమింపజేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దిన్, జెడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు మధు, నవాజ్‌మీరాతోపాటు నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో బీఆర్‌ఎస్ నాయకులు గ్యాస్ పెంపుపై గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత, సర్పంచ్ మంజుల, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ఇంటి పన్నులపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి

చేర్యాల(సిద్దిపేట): మున్సిపాలిటీలో ఇంటి పన్నులను పాలకవర్గం పెంచిందని కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. కొంతమంది స్వార్థపరులు రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇంటి పన్నుల అంశాన్ని వాడుకుంటున్నారన్నారు. ఇంటి పన్నుల పెంపు విషయంలో పాలకవర్గ ప్రమేయం లేదని, పన్ను తగ్గించే విషయమై ఇప్పటివరకు రెండు సార్లు మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. ఇంటి పన్ను తగ్గించే అంశాన్ని పాలకవర్గం ప్రభుత్వ



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వరూపారాణి

దృష్టికి తీసుకెళ్లే విషయంలో చిత్తశుద్ధితో ఉందని, కావాలని కొంతమంది స్వార్థరాజకీయాల కోసం దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో కౌన్సిలర్లు లింగం, నరేందర్, జుబేదా ఖాతున్, సురేశ్, తార, సతీశ్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యుడు నాగేశ్వరరావు, ఆరోగ్యరెడ్డి, అంజనీదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని 33కేవీ, 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఇర్కోడ్, భూర్గుపల్లి, తోర్నాల, బుస్సాపూర్, వెంకటాపూర్, చిన్నగుండవెల్లి, రాంపూర్, రావురూకుల గ్రామాలకు శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ మహేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



అద్దాలు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

దుబ్బాక: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ ఆస యాదగిరితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కో–ఆప్షన్ సభ్యుడు స్వామి, బీఆర్‌ఎస్ నాయకులు పల్లె రామస్వామి, లచ్చయ్య, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, తదితరులున్నారు.

‘డబుల్ ఇళ్ల నిర్మాణంపై నిర్లక్ష్యం సరికాదు’



డబుల్ ఇళ్లను పరిశీలిస్తున్న డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్‌రూరల్: నిరుపేదల కోసం చేపడుతున్న డబుల్ ఇళ్ల నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తికావడం లేదని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని అక్కారంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇళ్లను గురువారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా 2018 ఏప్రిల్‌లో రూ.1.26కోట్లతో శంకుస్థాపన చేసిన డబుల్ బెడ్రూంలు నేటికీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గ్రామంలో 25 ఇళ్ల నిర్మాణం జరుగుతుండగా అందులో 75శాతం పనులు పూర్తయిన 19 ఇళ్లు శిథిలావస్థకు చేరుకొని పశువులకు నిలయాలుగా మారాయన్నారు. నిరుపేదల కోసం నిర్మిస్తున్న డబుల్ ఇళ్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇదే విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా 3నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు వేణు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఎల్‌ఓసీ అందజేత

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని మైనార్టీ కుటుంబానికి చెందిన ఎండీ.ఇక్బాల్ తల్లి రహీమున్నీసా బేగం కొంతకాలంగా ఊపిరితిత్తులు, మెదడు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌కు తెలిపారు. కిరణ్ సహకారంతో రూ.2.5లక్షల ఎల్‌ఓసీ మంజూరవగా గురువారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశాడు.

కోహెడలో..

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రానికి చెందిన యవకుడు రేవోజు సుమంత్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ రూ.4లక్షలు ఎల్‌ఓసీని మంజూరు చేశారు. ఈ సందర్భంగా గురువారంబ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జాలిగం శంకర్ బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ మంజూరు పత్రాన్ని అందజేశారు.

◆ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సిద్దిపేట జిల్లా ఎన్‌ఎస్‌యూఐ కోఆర్డినేటర్ తాళ్ల కరుణాకర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్యపడొద్దని ప్రజలందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.

◆ స్నేహితుడి కుటుంబానికి చేయూత

తొగుట(దుబ్బాక): మండల కేంద్రానికి చెందిన రామోళ్ల కర్ణాకర్(26) నెలరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. అతనికి ఐదు ఏళ్లలోపు ఇద్దరు కుమారైలు ఉన్నారు. విషయం తెలుసుకున్న తొగుట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2010 బ్యాచ్ విద్యార్థులు తలాకొంత డబ్బులు జమచేసి రూ.32వేలు ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ డైరెక్టర్ అనిల్‌కుమార్, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సాయికుమార్, నరేశ్‌గౌడ్, భిక్షపతి, ఎల్లం ఉన్నారు.

◆ ప్రమాద బీమా చెక్కు అందజేత

దుబ్బాకరూరల్: మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన గుండెల బాబు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను గతంలో బీఆర్‌ఎస్ సభ్యత్వం తీసుకున్నాడు. దీంతో అతనికి ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, ప్రేమ్ ప్రభాకర్, చిన్ని సంజీవరెడ్డి, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రామాల ప్రగతికి పెద్దపీట

వర్గల్(గజ్వేల్): గ్రామాల ప్రగతికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని వర్గల్ జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్ అన్నారు. గురువారం వర్గల్ మండలం శాకారంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లత, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

◆ సమావేశాల పేరుతో ప్రభుత్వంపై విమర్శలు

మర్కూక్(గజ్వేల్): బీజేపీ నాయకులు తమ వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి అన్నారు. గురువారం మర్కూక్‌లో వారు మాట్లాడుతూ.. అసత్య ప్రచారాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, నాయకులు కనకయ్య, మల్లేశం, బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

◆ ధర్నాకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మద్దతు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో ఇంటి పన్నులు తగ్గించాలని కోరుతూ ఈ నెల 6వ తేదీన మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాకు చేర్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు గురువారం ప్రకటించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్నాకు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

◆ మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట న్యాయమూర్తి గురువారం జరిమానా విధించారు. సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో కార్యాలయ చౌరస్తా, రాజీవ్ రహదారిపై సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తమ సిబ్బందితో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా 14 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని సిద్దిపేట కోర్టులో హాజరుపరచగా విచారణ చేసిన న్యాయమూర్తి రమేశ్‌బాబు వారికి రూ.31వేల జరిమానా విధించారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న విజేందర్‌రెడ్డి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు విజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఉపాధ్యాయ భవన్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన టీపీటీఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ సంఘాల నేతలు విజేందర్‌రెడ్డి, విద్యానాథ్, అజ్మత్, న్యాయవాది బైరి ప్రవీణ్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో యాజమాన్యాపు వేధింపులు తట్టుకోలేక వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీస విద్యాశాఖ నిబంధనలు పాటించని శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు అనేకం ఉన్న కూడా వాటిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలపాలని ప్రశ్నించారు. తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైష్ణవి, సందీప్, ప్రదీప్, ప్రణయ్‌కుమార్, వెంకటేశ్, శ్రీధర్, రేవతి పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఇంటర్ విద్యార్థి సాత్విక్ మరణానికి కళాశాల యాజమాన్యమే కారణమని ఏబీవీపీఎస్‌యూ జిల్లా నాయకుడు కృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ.. కళాశాలలో సాత్విక్‌ను ఒత్తిడి, వేధింపులను తట్టుకోలేకనే సూసైడ్ చేసుకున్నాడన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థ నిర్లక్ష్యంతో సాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. వెంటనే కళాశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

గుర్తింపు రద్దుచేయాలి

చేర్యాల(సిద్దిపేట): విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి డిమాండ్ చేశాడు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు స్పందించకపోవడం దారుణమన్నారు. సాత్విక్ కుటుంబానికి నష్టం పరిహారం అందించి, కాలేజీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సాయిరాం, అరవింద్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి గజమాలతో స్వాగతం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేరుకోగానే కరీంనగర్ కాంగ్రెస్ నాయకుడు మేనేని రోహిత్‌రావు గజమాలతో స్వాగతం పలికారు. ఇదే గ్రామంలో రైతు నారాయణ ఇంట్లోకి వెళ్లి రైతు కుటుంబంతో మాట్లాడారు.



గజమాలతో రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మేనేని రోహిత్‌రావు

ఘనంగా స్వయంపాలన



చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయులతో విద్యార్థులు



గజ్వేల్‌రూరల్: సింగాటంలో..



మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థులతో డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని పెద్దకోడూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజలింగారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్, కవిత, శోభారాణి, అజంత, మనీషా పాల్గొన్నారు.

సింగాటం జెడ్పీ హైస్కూల్‌లో..

గజ్వేల్‌రూరల్: మండలంలోని సింగాటంలో గల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సైదా, ఉపాధ్యాయులు గాలయ్య, బాలమణి, జితేందర్‌రావు, ఖాదర్‌అలీ, శ్రీనివాస్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహులు, హెచ్‌ఎం జగదీశ్వర్, ఉపాధ్యాయులు భూపాల్, దయాసాగర్, శ్రీనివాస్, ప్రకాశ్, వినయ్, పద్మావతి, భాగ్యమ్మ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మిల్లి కౌన్సిల్ ఏర్పాటు అభినందనీయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సమ సమాజ స్థాపనకు సిద్దిపేట మిల్లి కౌన్సిల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ముస్లిం మత పెద్దలు అబ్దుల్ సమీ, ముఫ్తి కరీం పటేల్, రెహమాన్‌లు అన్నారు. సిద్దిపేట మిల్లి కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం చిన్న మజీద్ ఆవరణలోని మినీ కమ్యూనిటీ హాల్‌లో మత పెద్దల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపనకు, దేశ సమగ్రతను కాపాడుకునేందుకు అందరూ ఏకతాటిపై రావాలన్న మిల్లి సంస్థ ఉద్దేశాన్ని స్వాగతిస్తున్నామన్నారు. యువత అభివృద్ధితో పాటు వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు రూపొందించడం శుభపరిణామమన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో తమను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందని, తమ



మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

ద్వారా ఎలాంటి అవసరం ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముఫ్తి అబ్దుల్ సలాం, ముఫ్తి మసూద్ ఆలం, ముఫ్తి మౌలానా, ముఫ్తి కరీం పటేల్, ఇక్బాల్ అశ్రఫీ, ముఫ్తి మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టాల పంపిణీ

నిర్వాసితులకు అందించనున్న మంత్రి హరీశ్‌రావు

వర్గల్(గజ్వేల్): స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ కోసం వర్గల్‌లో భూములు కోల్పోయిన వారికి టీఎస్‌ఐఐసీ ఇండ్ల స్థలాల పట్టాలు అందించేందుకు రంగం సిద్ధమైంది. వర్గల్ నవోదయ సమీపంలో 250 చదరపు గజాలు, 120 చదరపు గజాలతో ప్లాటింగ్‌లో మొదటి విడతలో 430మందికి పట్టాలను అందిస్తామని తహసీల్దార్ సతీశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మహతి స్టేడియంలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా అందించనున్నట్లు పేర్కొన్నారు.



టీఎస్‌ఐఐసీ సిద్ధం చేసిన ప్లాట్లు

‘అభివృద్ధికి దూరంగా హుస్నాబాద్’

అక్కన్నపేట(హుస్నాబాద్): హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అనుచరులే భూ దందా, లిక్కర్ దందాలు చేస్తూ ప్రజలను నట్టేట ముంచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిలు ఆరోపించారు. అక్కన్నపేట మండలం అంతక్కపేట గ్రామ శివారులోని కట్కూర్ క్రాస్ వద్ద హాథ్ సే హాథ్ జోడోయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేస్తానన్నాడని, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కనీసం అందుబాటులో కూడా ఉండడం లేదన్నారు. పత్తి వ్యాపారుల వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కమీషన్లు తీసుకుంటూ రైతులకు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పందిళ్ల నుంచి పొట్లపల్లి వరకు రూ.5కోట్లతో నిర్మించిన చెక్‌డ్యామ్ నాసిరకం పనులతో కుప్పకూలిందని, కాంట్రాక్టర్ల నుంచి ఎమ్మెల్యే కమీషన్లు తీసుకోవడంతోనే ఇలా జరిగిందని ఘాటుగా విమర్శించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి